హక్కుల సాధనకు రాజీలేని పోరాటం

- ఘనంగా మేడే వేడుకలు

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రాలు, గ్రామాల్లో కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, సీఐటీయూ నాయకులు కార్మిక జెండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటం చేద్దామని, ఐక్యంగా ఉంటూ హక్కులు సాధిద్దామని పిలుపునిచ్చారు.

కార్మికుల హక్కుల సాధనకు రాజీలేని పోరాటం చేద్దామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జీ. రాజు, రేపల్లె దేవదాసు పిలుపునిచ్చారు. అలంపూర్ పట్టణంలోని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కార్యదర్శి జీకే ఈదన్న పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాటం చేద్దామన్నారు. కార్మికులు, రైతులు ఉపాధి కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20దిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకటస్వామి, నాగరాజు, మధు, అయ్యప్ప, జయన్న, రహీం, అలీ అక్బర్, నరసింహ్మ, చిన్న రాముడు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో

అలంపూర్ పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఏఐటీయూసీ నాయకులు ర్యాలీ చేపట్టారు. సీపీఐ సీనియర్ నాయకుడు పెద్ద బాబు ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో

కార్మిక సంఘాలను నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు. అలంపూర్ చౌరస్తాలోని పుల్లూరు టోల్‌ప్లాజా వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు. న్యాయవాది సింగరాజు లక్ష్మన్న, రైతు సంఘం నాయకులు సింగరాజు మద్దిలేటి సీఐటీయూ జెండా ఆవిష్కరించారు.



అలంపూర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

రాజోళి మండల కేంద్రంలో మేడేను ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ, కేవీపీఎస్ నాయకుల ఆధ్వర్యంలో జెండాలు పట్టుకొని ర్యాలీ చేస్తూ, కార్మికుల ఐక్యత నినాదాలు చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షుడు తిప్పన్న, మాజీ ఉపసర్పంచ్‌లు గోపాల్, దస్తగిరి, కేవీపీఎస్ నాయకులు విజయ్, లక్ష్మన్న, ఆటో యూనియన్ నాయకులు తదితురులు పాల్గొన్నారు.

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా అయిజ మండల కేంద్రంలో కార్మికులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో కార్మికులు ఎర్రజెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రామకృష్ణ, సర్వోత్తం, నరసింహరాజు, రవి, నరసింహ, సాయన్న, వెంకటేశ్వర్లు, రంగారెడ్డి, శ్రావణ్, వినోద్, అర్జున్ పాల్గొన్నారు.

ఇటిక్యాల మండల కేంద్రంతో పాటుగా ఆయా గ్రామాల్లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.

మల్దకల్ మండల కేంద్రంతో పాటు బిజ్వారం, తాటికుంట, అమరవాయి గ్రామాల్లో సీఐటీయూ అనుబంధ సంఘాల కార్మిక నాయకులు గంగన్న, తిమ్మప్ప, బద్రి, సవారన్నల ఆధ్వర్యంలో కార్మిక జెండా ఆవిష్కరించారు.

కేటీదొడ్డి మండలంలోని నందిన్నె గ్రామంలోని కార్మిక దినోత్సవం సందర్భంగా హమాలీ సంఘం అధ్యక్షుడు కుర్వ ఎంకన్న ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించి జెండా ఎగురవేశారు.

కార్యక్రమంలో మిల్లు వీరన్న, ఆంజనేయులు, మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

మే డే స్ఫూర్తితో హక్కుల సాధనకు ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నర్సింహ అన్నారు. గట్టు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నర్సింహ, ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి నర్మద పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులపై దాడులు చేస్తోందని, దాన్ని కార్మికలోకమంతా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు స్వామి, వెంకటేష్, చంద్రు, జయన్న, జగన్, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వంపై పోరాడుదామని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని పలుసెంటర్లలో కార్మికులతో కలిసి కార్మిక జెండా ఎగురవేశారు. కేంద్రం వ్యవహరిస్తున్న నియంతృత్వాన్ని ఎండగడుతూ పోరాటం చేయాలని పేర్కొన్నారు.

ఎర్రవల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడేను పురస్కరించుకొని ఎర్రజెండా ఎగరవేశారు.

ధరూరు మండల కేంద్రంలోని వైఎస్సార్ చౌరస్తాలో సీఐటీయూ జెండాను మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు డీఆర్ శ్రీధర్ ఎగరవేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు ప్రకాష్ మాట్లాడారు. బీజేపీ కేంద్రంలో అధికారం చేపట్టాక కార్మికుల చట్టాలను విస్మరిస్తుందన్నారు. కార్మికుల హక్కుల కోసం కలిసి పోరాడాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూ నాయకులు ప్రకాష్, హమాలీ సంఘం నాయకులు నర్సింహులు, ప్రవీణ్, గోవిందు, గోసి గోవిందు తదితరులు పాల్గొన్నారు.



పుల్లూరు టోల్‌ప్లాజా వద్ద మేడే వేడుకల్లో వెంకటస్వామి



రాజోళిలో మేడే వేడుకలు



అలంపూర్‌లో మేడే వేడుకల్లో సీపీఎం నాయకులు



అయిజలో ..



ధరూరులో జెండా ఎగురవేస్తున్న శ్రీధర్



కొండేరులో..



మాచర్లలో..



అలంపూర్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీ



జిల్లా కేంద్రంలో..



బిజ్వారంలో జెండావిష్కరణ చేస్తున్న నాయకులు



నందిన్నెలో జెండా ఎగురవేస్తున్న కార్మికులు

క్లుప్తంగా

హమ్మయ్య తారు వేశారు..



గట్టు: మండల కేంద్రం నుంచి రాయాపురం స్టేజీ వరకు అధ్వాన్నంగా ఉన్న ఆర్‌అండ్‌బీ రోడ్డుకు అధికారులు మరమ్మతులు చేపట్టారు. భారీ వాహనాల రాకపోకల కారణంగా రోడ్డు దెబ్బతిని, పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం రోడ్డు పనులు చేపట్టడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గట్టు బస్టాండ్ ఆవరణలో సీసీరోడ్డు పనులు కూడా జోరుగా కొనసాగుతున్నాయి. రైతు వేదిక నుంచి మసీదు వరకు మాత్రమే సీసీ రోడ్డు వేస్తుండగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కూలీలకు ఐదెకరాల భూమి కేటాయించాలి



మల్దకల్: వ్యవసాయంపై ఆధారపడి జీవించే భూమిలేని రైతు కూలీలకు ప్రభుత్వం ఐదెకరాల భూమిని కేటాయించాలని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల సంఘం అధ్యక్షురాలు పద్మ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు కూలీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం రూ.5000 ఫించన్ అందజేయడంతో పాటు, భూమిలేని రైతులకు రైతుబీమా వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ షాహిదాబేగంకు అందజేశారు. కార్యక్రమంలో నర్సింహులు, సునీత, పద్మమ్మ, నాయకులు గోవిందు, సుబ్బారావు, అమృత్, ప్రవీణ్, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

టీకాలు తప్పనిసరిగా వేయించాలి



శాంతినగర్: పశువులకు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని డాక్టర్ స్వరూపరాణి సూచించారు. వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామంలో శాంతినగర్ పశు వైద్యశాల ఆధ్వర్యంలో పశువులకు గురువారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా స్వరూపరాణి మాట్లాడుతూ.. వ్యాధి వచ్చాక నయం చేయడం కంటే రాకముందే ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గాలికుంటు నివారణ ముందస్తు టీకాలను పశువుల యజమానులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది వరప్రసాద్, బుచ్చమ్మ, లతీఫ్, వెంకటమ్మ పాల్గొన్నారు.

అర్హులకు మాత్రమే ఇళ్లు కేటాయించాలి



శాంతినగర్: గ్రామసభల్లో తయారు చేసిన జాబితా పక్కన బెట్టి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చెప్పిన పేర్లు నమోదు చేసి వారికే కేటాయిస్తున్నారని జిల్లెడుదిన్నె గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గురువారం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఇళ్లున్న వారికే తిరిగి ఇళ్లు మంజూరైనట్లు ప్రకటించడంపై అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి అర్హులకు మాత్రమే ఇళ్లు మంజూరు చేయాలని కోరుతున్నారు.

రేపు చిత్రలేఖనం పోటీలు

స్టేషన్ మహబూబ్‌నగర్: స్ఫూర్తి యువజన సేవా కళాసంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సీతారామాంజనేయ గ్రంథాలయంలో ఈ నెల 3వ తేదీన 5వ తరగతి నుంచి డిగ్రీ విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించనున్నట్లు సంస్థ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 'భారతదేశంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నా చిత్రం' అనే అంశంపై పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తప్పనిసరిగా డ్రాయింగ్, పెయింటింగ్ సామగ్రి తీసుకురావాలని సూచించారు. మరింత సమాచారం 95538 11361 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

అలంపూర్: ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. కర్నూల్‌లోని ఎమ్మెల్సీ నివాసంలో సీఎం సహా నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు గురువారం అందజేశారు. అయిజ మండలం తొత్తినోనిదొడ్డి గ్రామానికి చెందిన కాశమ్మకు వైద్య చికిత్స నిమిత్తం రూ.6.50 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఎల్‌ఓసీని లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

అయిజ: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అలంపూర్ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ దొడ్డెప్ప లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మండలంలోని ఎక్లాస్‌పురం గ్రామానికి చెందిన బోయ సోమన్నకు రూ.60 వేలు, కుమ్మరి శాతికుమార్‌కు రూ.60 వేల విలువైన చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు, బసవరాజు, మద్దిలేటి, దేవరాజు, మహేందర్, దేవేందర్, లక్ష్మన్న, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



కర్నూల్‌లో ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

ముమ్మరంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే

అయిజ: ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అర్హులను గుర్తించేందుకు మండల వ్యవసాయ అధికారి జనార్దన్ మండలంలోని ఉప్పల క్యాంప్ గ్రామంలో గురువారం పర్యటించారు. జాబితాలో ఉన్న 20 అర్హుల్లో ఒకరిని అనర్హులు గుర్తించినట్లు తెలిపారు. ర్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మంజుల, సిబ్బంది పాల్గొన్నారు.

కేటీదొడ్డి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వే నిర్వహించారు. ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించేందుకు సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రఘు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తెలిపారు.



ఉప్పల క్యాంప్‌లో సర్వే నిర్వహిస్తున్న ఎంఏఓ జనార్దన్

ముగిసిన ఈదమ్మ ఉత్సవాలు

అలంపూర్: మండల పరిధిలోని క్యాతూర్ గ్రా మంలో వెలిసిన ఈదమ్మ అమ్మవారి ఉత్స వాలు గురువారం ముగిశాయి. ఉత్సవాల చివరిరోజు గ్రామ స్థాయి వృషభాల బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అంతర్రాష్ట్ర పురుషుల కబడ్డీ, వృషభాల బండలాగుడు, ట్రాక్టర్ ట్రాలీ రివర్స్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పోటీలో పాల్గొన్న కాడెద్దులు

కరాటే శిక్షణ ప్రారంభం

మహబూబ్‌నగర్ క్రీడలు: జెడ్పీ మైదానంలో జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా మహబూబ్‌నగర్ డివిజన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని గురువారం స్టేట్ స్కూల్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, కరాటే మాస్టర్ ఎత్తినె చెన్నయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో విద్యార్థులకు ఉచితంగా అందించే కరాటే శిక్షణ శిబిరం జూన్ 1వ తేదీ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు పాల్గొనవచ్చని అన్నారు.

నిరుపయోగంగా నీటితొట్లు

- ఎండ తీవ్రతకు మూగజీవాల విలవిల
- నీరులేక అలాడుతున్న వైనం
- శిథిలావస్థకు చేరిన నీటితొట్లు

మానవపాడు: అధికారుల నిర్లక్ష్యం.. ప్రజాప్రతినిధుల అలసత్వంతో పశువుల కోసం ఏర్పాటు చేసిన నీటితొట్లు నిరుపయోగంగా మారాయి. కనీసం మరమ్మతులు కూడా చేయకపోవడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. మండు వేసవిలో పశువులు దాహార్తితో అల్లాడుతున్నాయి.

నీరు కూడా నింపడం లేదు

మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో గ్రామానికి ఒకటి చొప్పున, ఒక్కొక్క దానిని రూ. 20 వేల ఖర్చుతో ఉపాధి హమీ నిధులు వెచ్చించి నిర్మించారు. వీటిలో దాదాపు 13 నీటితొట్లు నిరుపయోగంగా మారాయి. నీటితొట్లలో పంచాయతీ సిబ్బంది నీటిని నింపాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు విన్నవించుకున్నా ఉపయోగం లేకుండా పోయిందని వాపోతున్నారు. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఏర్పాటు చేసిన నీటి తొట్ల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. వేసవిలో కరువు పరిస్థితి కారణంగా చెరువులు, కుంటలు, వాగులు, బావులతో పాటు చేతి పంపులు కుడా ఇంకిపోవడంతో మేతకు వెళ్లిన మూగజీవాలు గుక్కెడు నీటికోసం ఆశగా ఎదురు చూస్తున్నట్లు పేర్కొన్నారు. వేసవిలో పశువులు అల్లాడుతున్నాయని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని నీటితొట్లకు మరమ్మతులు చేయించి నీరు నింపేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



చెన్నిపాడులో నెర్రలు బారిన నీటితొట్టి

శిథిలావస్థకు చేరాయి



మండలంలో ఆయా గ్రామాల్లో నిర్మించిన నీటితొట్లు చాలా వరకు శిథిలావస్థకు చేరాయి. వాటికి వెంటనే మరమ్మతు చేపట్టి మూగజీవాలకు నీరందించాలి. చుక్కనీరు అందక పశువులు అల్లాడుతున్నాయి. –గోపాల్, గోకులపాడు

వినియోగంలోకి తీసుకురావాలి



గతంలో ఉన్న నీటితొట్లు వినియోగంలోకి తీసుకురావడంతో పాటు కొత్తగా ప్రతి గ్రామ పంచాయతీలో రెండు నిర్మిస్తే ఉపయోగంగా ఉంటుంది. నీటితొట్లలో నీటిని ఏర్పాటు చేసే దిశగా అధికారులు చొరవ చూపాలి. –చిన్నసంజీవనాయుడు, చెన్నిపాడు

చర్యలు తీసుకుంటాం



మండలంలోని ఆయా గ్రామాల్లో పశువుల కోసం నిర్మించిన నీటితొట్లను పరిశీలిస్తాం. తొట్లలో నీరు అందుబాటులో ఉంచుతాం. శిథిలావస్థ కు చేరిన వాటికి మర్మ తులు చేసేలా ఉన్నతాధికారులకు నేదికలు పంపిస్తాం. –భాస్కర్, ఎంపీడీఓ మానవపాడు

మాజీ ఎమ్మెల్యేకు సన్మానం



ఎర్రవల్లి: మండల పరిధిలోని కొండేరు గ్రామంలో గురువారం మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. మే డే సందర్భంగా కొండేరులో ఏర్పాటు చేసిన ప్రపంచ కార్మిక దినోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యేను నాయకులు సోమనాద్రి నివాసంలో పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, అయ్యన్న, మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



శాంతినగర్: పదో తరగతి, ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జూలెకల్ యువకులు గురువారం సాయంత్రం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు. పదో తరగతిలో 564 మార్కులు పొందిన కె.రాంచరణ్, ఇంటర్‌లో 453 మార్కులు సాధించిన కె.హరికృష్ణ, 943 మార్కులు సాధించిన విద్యార్థి గణేష్‌గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలు



మానవపాడు: మండలంలోని గోకులపాడు గ్రామంలో మూడు రోజులుగా కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన రామాంజనేయ దేవాలయం, శివలింగం ప్రతిష్ఠలు వైభవంగా నిర్వహించారు. జపయజ్ఞం, పూర్ణాహుతి చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పాన్‌గల్: రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తోందని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ గోవర్ధన్‌సాగర్ అన్నారు. గురువారం మండలంలోని చిక్కేపల్లి, జమ్మాపూర్ గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో సీఈఓ భాస్కర్‌గౌడు, విండో డైరెక్టర్ ఉస్మాన్, మాజీ ఎంపీపీ వెంకటేష్‌నాయుడు, మాజీ జెడ్పీటీసీ రవికుమార్, భాస్కర్‌యాదవ్, రైతులు పాల్గొన్నారు.